# యోజనము

పిల్లలూ మీరు మన కథలలో యోజనం అనే మాట వినే ఉంటారు కదా. ఈ యోజనం అనే మాట పూర్వకాలంలో రెండు ప్రదేశాల మధ్య ఉన్న దూరాన్ని తెలియచెప్పటానికి ఉపయోగించేవారు.

మరి ఆ యోజనం అంటే అసలు ఎంత దూరమో ఇప్పుడు చూద్దామా ?

8 పరమాణువులు = 1 త్రిసరేణువు (1 త్రిప్రము)
8 త్రిసరేణువులు = 1 రథ రేణువు
8 రథ రేణువులు = 1 వాలాగ్రము
8 వాలాగ్రములు = 1 లిక్షము
8 లిక్షములు = 1 యూకము
8 యూకములు = 1 యవము
8 యవములు = 1 అంగుళము
12 అంగుళములు = 1 వితస్తి
2 వితస్తులు = 1 హస్తము
4 హస్తములు = 1 దండము
8 దండములు = 1 రజ్జువు
500 దండములు = 1 క్రోశము లేక 1 క్రోసు =2000 హస్తములు
2 క్రోశులు = 1/2 గవ్యూతి = 4000 హస్తములు
4 క్రోసులు = 1 గవ్యూతి = 8000 హస్తములు
4 గవ్యూతులు = 1 యోజనము = 32000 హస్తములు



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అంటే ప్రస్తుత లెఖ్ఖల ప్రకారం 1 వితస్తి = 12 అంగుళాలు = 1 అడుగు

మరి యోజనానికి ఎన్ని అంగుళాలు ? = 7,68,000 అంగుళాలు

అడుగుకి పన్నెండు అంగుళాలు చొప్పున యోజనానికి ఎన్ని అడుగులు ?
= 64,000 అడుగులు అన్న మాట.

ఇంకో విధంగా చెప్పుకోవాలి అంటే ఒక క్రోసు అంటే దగ్గర దగ్గరగా రెండు మైళ్ళు. మరి 4 గవ్యూతుల ప్రకారం చూసుకుంటే 16 క్రోసుల దూరం ఒక యోజనం అన్న మాట.

అంటే రమారమిన 32 మైళ్ళు = ఒక యోజనం అన్నది లెఖ్ఖ.

అదర్రా పిల్లలూ "యోజనం" అనే మాటకు లెఖ్ఖ

Keywords: yOjanam, yOjanamu, dooram, pradESamulu, pradESamula Madhya unna dooram, aDugu, hastamu, hastam, rajjuvu, anguLam, anguLamu, anguLamulu, gavyUti, danDamu, krOsu



PDF created with pdfFactory trial version www.pdffactory.com